





వైరారూరల్ : ప్రచార రథాన్ని వీక్షిస్తున్న గ్రామస్తులు, అభిమానులు, ప్రచారంలో పాల్గొన్న మదన్‌లాల్, నాయకులు

# మాయమాటలు నమ్మొద్దు

- కేసీఆర్ పాలనలోనే తెలంగాణ సుభిక్షం
- రైతుల సంక్షేమమే తెలంగాణ ప్రభుత్వ ధ్యేయం
- బీఆర్ఎస్ మ్యానిఫెస్టో పేదలకు గొప్పవరం
- వైరా మండల ప్రచారంలో బానోత్ మదన్‌లాల్

వైరారూరల్, నవంబర్ 25 : తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ పాలనలోని తెలంగాణ రాష్ట్రం సుభిక్షంగా, సంతోషంగా ఉంటుందని, మాయమాటలు నమ్మవద్దని వైరా నియోజకవర్గ బీఆర్ఎస్ అభ్యర్థి బానోత్ మదన్‌లాల్ అన్నారు. వైరా మండలం తాటిపూడి, కొష్టాల, జింకలగూడెం, విప్పలమడక, నారపనేనిపల్లి, గౌండ్ల పాలెం, పూసలపాడు, కేజీ సిరిపురం, పుణ్యపురం, స్టేజిపినపాక గ్రామాల్లో శనివారం నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో ఆయన మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడక ముందు గత పాలకుల హయాంలో రాష్ట్రం ఎలాంటి అభివృద్ధికి నోచుకోలేదని, తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత కేసీఆర్ సారథ్యంలో తెలంగాణ రాష్ట్రం అభివృద్ధిలో ముందంజలో ఉందని, ఏ గ్రామానికి పోయినా ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారని అన్నారు. వారెంటీ లేని గ్యారంటీ గురించి కొందరు మాట్లాడుతున్నారని, మీలో ఒకడిగా సేవ చేసేందుకు కారు గుర్తుపై ఓటు వేసి గెలిపించాలన్నారు. అన్ని వర్గాల ప్రజలకు సముచిత స్థానం కల్పించిన ఘనత ముఖ్యమంత్రి కెసిఆర్‌కి దక్కిందని తెలిపారు. నియోజకవర్గ బీఆర్ఎస్ అభ్యర్థిగా పోటీలో ఉన్న నన్ను ఈ నెల 30న జరిగే ఎన్నికల్లో కారు గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు వేల్పుల పావని, నంబూరి కనకదుర్గ, లాల్‌మహ్మద్, ముళ్లపాటి సీతారాములు, కట్టా కృష్ణార్జున్‌రావు, పసుపులేటి మోహన్‌రావు, బాణాల వెంకటేశ్వర్లు, మద్దెల రవి, కొత్తా వెంకటేశ్వరరావు, మాదినేని ప్రసాద్, లక్ష్మణ్, ఏదునూరి శ్రీనివాసరావు, దొంతెబోయిన వెంకటేశ్వర్లు, బొగ్గుల శ్రీనివాస్‌రెడ్డి, రామారావు, కామినేని శ్రీనివాసరావు, మోరంపూడి ప్రసాద్, దొంతెబోయిన గోపి, తన్నీరు కిషోర్, ఆదూరి ప్రేమ్‌కుమార్, గుజ్జర్లపూడి దేవరాజు, యండ్రాతి గోపాలరావు కార్యకర్తలు పాల్గొన్నారు.



వైరాటౌన్ : కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న మదన్‌లాల్



వైరారూరల్ : బీఆర్ఎస్ ప్రచారంలో టీడీపీ కార్యకర్తలు

## కాంగ్రెస్ నుంచి బీఆర్ఎస్‌లో చేరిక

### కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన మదన్‌లాల్

వైరాటౌన్, నవంబర్ 25 : వైరా 1వ వార్డులో కాంగ్రెస్‌కు చెందిన 40 కుటుంబాల వారు కౌన్సిలర్ మరికంటి డేడికుమారి ఆధ్వర్యంలో నియోజకవర్గ బీఆర్ఎస్ అభ్యర్థి బానోత్ మదన్‌లాల్ సమక్షంలో శనివారం బీఆర్ఎస్‌లో చేరారు. వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించి మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్‌కు అన్ని వర్గాల ప్రజల అభివృద్ధే ధ్యేయం అని అన్నారు. కార్యక్రమంలో పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ శ్రేణుల ఇంటింటి ప్రచారం



కారేపల్లి : విశ్వనాథపల్లిలో ఈవీఎంపై అవగాహన కల్పిస్తున్న నాయకులు

కారేపల్లి, నవంబర్ 25 : బీఆర్ఎస్ వైరా నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి బానోత్ మదన్‌లాల్ విజయాన్ని కాంక్షిస్తూ శనివారం కారేపల్లి మండల బీఆర్ఎస్ నాయకులు ముమ్మర ప్రచారం నిర్వహించారు. మండలంలోని పలు గ్రామాల్లో వారు పర్యటించి ఇంటింటికి వెళ్లి కారు గుర్తుకు ఓటు వేసి బీఆర్ఎస్ అభ్యర్థి బానోత్ మదన్‌లాల్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. విశ్వనాథపల్లి గ్రామపంచాయతీలో ఆత్మకమిటీ మాజీ చైర్మన్ ముత్యాల సత్యనారాయణ ఆధ్వర్యంలో నాయకులు, యువకులు ఇంటింటికీ వెళ్లి ఓటర్లకు ఈవీఎంపై అవగాహన కల్పించి 2వ నెంబర్ ఎదురుగా ఉన్న కారు గుర్తుపై ఓటు వేయాలని విజ్ఞప్తి చేశారు. గేట్ రేలకాయలపల్లిలో బీఆర్ఎస్ మండల మాజీ అధ్యక్షుడు భూక్యా చందూనాయక్ ఓటర్ల కాళ్లపై పడి కారు గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థించారు. కార్యక్రమంలో నాయకులు ఉప్పు వెంకన్న, తాతా వెంకటేశ్వర్లు, రవీందర్‌రెడ్డి, సిద్ధంశెట్టి చిననాగయ్య, కృష్ణ, షేక్ ఖాజావలి, తాతా ఉపేందర్, సురభి సాగర్, షేక్ పాషా, యాకూబ్ పాషా, బట్టు శ్రీను, సలీం, రాములు, కిట్టు, సత్తి, పండు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

కొణిజర్ల, నవంబర్ 25: మండల పరిధిలోని తీగలబంజర గ్రామంలో జడ్పీటీసీ పోట్ల కవిత ఆధ్వర్యంలో శనివారం బీఆర్ఎస్ నాయకులు విస్తృత ప్రచారం నిర్వహించారు. ఈ నెల 30న జరిగే ఎన్నికల్లో ఈవీఎంలో ఓటు ఎలా వేయాలో ప్రజలకు తెలియజేస్తూ కారు గుర్తుపై ఓటు వేసిబానోత్ మదన్‌లాల్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

వైరాటౌన్, నవంబర్25 : వైరా 13వ వార్డులో 203,204 బూత్‌లలో మున్సిపల్ వైస్ చైర్మన్ ముళ్లపాటి సీతారాములు ఆధ్వర్యంలో బీఆర్ఎస్ అభ్యర్థి మదన్‌లాల్ గెలుపు కోసం శనివారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.





కారేపల్లి : కారు గుర్తుకు ఓటు వెయ్యాలని అభ్యర్థిస్తున్న బీఆర్ఎస్ నాయకుడు, వైరా టౌన్ : వార్డులో ప్రచారం నిర్వహిస్తున్న ముళ్లపాటి సీతారాములు



కొణిజర్ల : తీగలబంజరలో ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

## అధికారులు అప్రమత్తంగా ఉండాలి

వైరాటౌన్, నవంబర్ 25 : ఎన్నికల విధుల పట్ల సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ గౌతమ్ అన్నారు. స్థానిక కమ్మవారి కల్యాణ మండపంలో శనివారం జరిగిన అడిషనల్ పోలింగ్ ఆఫీసర్స్ శిక్షణా శిబిరంలో ఆయన మాట్లాడుతూ ఎన్నికల పట్ల ప్రతిఒక్కరూ అప్రమత్తంగా వ్యవహరించాలన్నారు. పోలింగ్ అధికారులతో పాటు అడిషనల్ పోలింగ్ ఆఫీసర్లు వోటర్ స్లిప్‌లు ముందుగా పరిశీలించి బూత్‌లలోకి ఓటర్లను అనుమతించాల అన్నారు. కార్యక్రమంలో నియోజకవర్గ పోలింగ్ అధికారులు, రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




అధికారులను ఉద్దేశించి మాట్లాడుతున్న అడిషనల్ కలెక్టర్ సత్యప్రసాద్

## సెలవుపై వెళ్లిన మున్సిపల్ కమిషనర్

వైరాటౌన్, నవంబర్ 25 : వైరా మున్సిపల్ కమిషనర్ పితాని వెంకటేశ్వర్లు సెలవుపై వెళ్లారు. అధికారులు తెలిపిన వివరాల ప్రకారం రెండు రోజుల క్రితం కలెక్టర్ వీపీ గౌతమ్ వైరాలోని స్థానిక బాలికోన్నత పాఠశాలలో పోలింగ్ బూత్‌లను పరిశీలించారు. పోలింగ్ బూత్‌లకు పెయింటింగ్‌లు, మౌలిక వసతులు సక్రమంగా లేకపోవడంతో కమిషనర్‌పై ఆగ్రహం వ్యక్తం చేస్తూ ఎన్నికల విధుల నుంచి తొలగించారు. కాగా ఆరోగ్యం సక్రమంగా లేదని సెలవుపై వెళ్లినట్లు సమాచారం.